జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
గురువారం | 22 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 6

## ఘనంగా ప్రారంభమైన శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ఒలంపిక్స్



3

# రైతు బంధో.. రామచంద్రా!

రైతు భరోసా దేవుడెరుగు.. రైతు బంధు కోసం ఆపసోపాలు

వేయికండ్లతో అన్నదాతల ఎదురుచూపులు

ఎన్ని ఎకరాల వరకు ఇచ్చారు?

ఎంతమందికి ఇచ్చారు..?

సర్కారు నుంచి నో క్లారిటీ..

అడిగితే ఎదురుదాడి..

నిలదీస్తే నిందలు!..

సీజన్ పోతున్నా..

కనికరించని సర్కారు..



నిడమనూరు, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని రైతులు రైతు బంధు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. నిత్యం తమ బ్యాంక్ ఖాతాలు చెక్ చేసుకుంటున్నారు. రైతు బంధు పడిందా లేదా అని చర్చించుకుంటున్నారు. ఏఊర్లో చూసినా ఇదే చర్చ. అయితే ఇప్పటివరకు మూడెకరాలలోపు రైతులందరికీ అకౌంట్లో సొమ్ము జమ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఉందా? అన్నది డౌటే.. చాలా మంది మూడెకరాల లోపు భూమి ఉన్న సైతం తమకు రైతు బంధు పడలేదని చెబుతున్నారు. దీంతో ఈ పథకం మీద నీలినీడలు కమ్ముకున్నాయి. వాస్తవానికి ఈస్కీమ్ కేసీఆర్ మానస పుత్రిక పెట్టుబడి పెట్టే సాయంలో రైతుల దగ్గర డబ్బు ఉంటే.. వాళ్లు అప్పు చేయాల్సిన అవసరం ఉండదన్న గొప్ప లక్ష్యంతో గత ప్రభుత్వం ఈ స్కీమ్ తీసుకొచ్చింది. రైతు భరోసా దేవుడెరుగు.. రైతు బంధు కోసం ఆపసోపాలు పడాల్సి వస్తుంది.వేయికండ్లతో అన్నదాతల ఎదురుచూపులు.

కనికరించని సర్కారు..ఎన్ని ఎకరాల వాళ్లకు ఇచ్చారు..

ఎంతమందికి ఇచ్చారు..సర్కారు నుంచి నో క్లారిటీ..అడిగితే ఎదురుదాడి..నిలదీస్తే నిందలు!!!


సీజన్ పోతున్నా నేటి వరకు రైతు బంధు రాక అవస్థలు పడుతున్నారు.అయితే కాంగ్రెస్ పార్టీ తాము పవర్ లోకి ఎకరానికి రూ.15,000 ఇస్తామన్నారు. దీంతో రైతులు నమ్మి ఆ పార్టీకి ఓటేశారు. నిజానికి కాంగ్రెస్ హామీ ప్రకారం.. రైతులకు ఎక్కువ సొమ్ము రావాలి. వారితో పాటూ రైతు కూలీలకు, కౌలు రైతులకు కూడా పరిహారం అందాల్సి ఉంది. అయితే ప్రస్తుతం రైతు బంధు పథకమే అమలు కావడం లేదు.

### కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసే కుట్ర జరుగుతుందా?

ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ అన్న పథకాల పేరు చెప్పగానే అందరికీ టక్కున వైఎస్సార్ గుర్తొస్తారు. అలాగే రైతు బంధు, రైతు బీమావంటి స్కీము లు పేరు చెబితేకేసీఆర్ గుర్తొస్తారు. ఇక ఇటీవల

..మిగతా 2లో

## వనం నుంచి జనంలోకి వచ్చిన సారలమ్మ




2

## లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2





# రైతు బంధో.. రామచంద్రా!

మొదటి పేజీ తరువాయి...

సీఎంరేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సవాల్ విసిరారు. ఇక అందులో భాగంగానే.. రైతు బంధు పథకం కొనసాగిస్తే కేసీఆర్ కు పేరొస్తుందని కాంగ్రెస్ లీడర్లు భావిస్తున్నారేమో తెలియదు... కానీ మొత్తంగా ఈ స్కీమ్ అమలు కాకపోవడంతో ఎంతో మంది రైతులు కండ్లు నీళ్లు నింపుకుంటున్నారు. కొంతమంది ఎక్కువ వడ్డీగా ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేస్తున్నారు. మరి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం విషయంలో పునరాలోచిస్తుందేమో వేచి చూడాలి. ఇక ఇటీవల బడ్జెట్ సందర్భంగా నిర్వహించిన చర్చలో రాష్ట్రంలో యాసంగి పంటలు పూర్తి కావొస్తున్న సందర్భంగా రైతుబంధు నిధులు విడుదల చేయాలంటూ కడియం శ్రీహరి.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కు వాయిదా తీర్మానం అందజేశారు. ఆయన దీన్ని తిరస్కరించారు. దీంతో రైతు బంధు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక రైతు బంధు గురించి ఎవరైనా గట్టిగా అడిగితే మంత్రులు. ఎమ్మెల్యేలు తీవ్రస్థాయి లో విరుచుకుపడుతున్నారు. మరిసర్కారు రైతు బంధు వేస్తుందా?.. పథకాన్ని నీరు గారుస్తుందా?.. అన్నది వేచి చూడాలి మరి..

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి



యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి న్యూస్) : తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగలు పడి బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన మండలంలోని గోకారంలో చోటు చేసుకుంది. బుధవారం స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోకారం గ్రామానికి చెందిన ఏర్వ రామచంద్రయ్య భార్య సుశీలతో కలిసి 17 తేది శనివారం మేడారం జాతరకు వెళ్లి బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపు తెరచి ఉండడంతో ఆచర్యపోయి ఇంటిలోపలికి వెళ్లి పరిశీలించగా బీరువాను పగలగొట్టి బీరువాలో ఉన్న 4తులాల బంగారు నగలు, 17 తులాల వెండి పట్టగొలుసులను అగంతకులు ఎత్తుకెళ్లినట్లుగా గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్స్కాడ్, క్లూసీంతో దొంగల ఆచూకి కోసం తనిఖీ నిర్వహించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## లోక్‌సభ సాధారణ ఎన్నికలలో

# నోడల్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధన ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 18 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా యంసిసి నోడల్ అధికారిగా సతీష్ కుమార్,మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జడ్పీ సీఈఓ అప్పారావు,ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్గా జి శ్రీధర్ రెడ్డి,నోడల్ ఆఫీసర్ ఫర్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ జిల్లా రవాణా అధికారి సురేష్ రెడ్డి,నోడల్ ఆఫీసర్ ఫర్ స్వీప్ జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్,లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్గా అడిషనల్ ఎస్పీ ఎం నాగేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ ఈవీఎం మేనేజ్మెంట్ పి రాములు సివిల్ సప్లై డిఎం,నోడల్ ఆఫీసర్ ఫర్ కమ్యూనికేషన్ ప్లాన్ వెబ్ కాస్టింగ్ కే సురేష్ కుమార్ డిస్ట్రిక్ట్ పంచాయతీరాజ్ ఆఫీసర్,నోడల్ ఆఫీసర్ ఫర్ అబ్జర్వర్స్ ఆర్ లంసా నాయక్ డిస్ట్రిక్ట్ ప్రొఫెషనల్ ఎక్సైజ్ ఆఫీసర్ గా నియమించడం జరిగిందన్నారు.ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్,దివ్యంగా ఓటర్లు, హెూం ఓటింగ్ విధానం బాగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఓటు ప్రాధాన్యత ఓటు హక్కుపై కళాశాలలో ఉన్నత విద్యా సంస్థలలో స్వీప్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్వీట్ నోడల్ ఆఫీసర్ అశోక్ కుమార్కు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,సి-విజిల్, ఫిర్యాదుల స్వీకరణ,పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,ఈవీఎంస్,కర్చుల నమోదు వివరాల గురించి విప్పర్ల రమేష్ వివరించారు,పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు,స్వీప్,మాన్ పవర్ పై వేంకటేశ్వర్లు, పోస్టల్ ఓటింగ్,పోలింగ్ మేనేజ్మెంట్,రవాణా పై శ్రీనివాసరావు పిపిటి ద్వారా నోడల్ ఆదికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు ట్రైనింగ్ మేనేజ్మెంట్ న్యూ మోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి మాస్టర్ ట్రైనర్లు విప్పర్ల రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నోడల్అదికారులు, పాల్గొన్నారు.

# వనం నుంచి జనంలోకి వచ్చిన సారలమ్మ...



రాజాపేట, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) : రాజపేట మండలంలోని చిన్న మేడారం, చల్లూరు, లక్ష్మక్కపల్లి, ప్రాంతాలలో మూడు చోట్ల సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బుధవారం సారలమ్మ తల్లి గద్దెపైకి చేరుకుంది. చల్లూరు గ్రామ పరిధిలోని యాదాద్రి మేడారం జాతర సందర్భంగా పడమటి గుట్ట నుండి ఊరేగింపుగా కుంకుమ భరిణ రూపం లో ఉన్న సారలమ్మ తల్లిని భక్తులు, ఆలయ పూజారులు, నిర్వాహకులు, నాయకులు, మహిళలు పాల్గొనగా నినాదాలు చేస్తూ, నృత్యాలు చేస్తూ శిగాలు ఊగుతూ డప్పు చప్పులతో అమ్మవారిని సాంప్రదాయంగా భక్తి పరవశ్యంతో గద్దె పైకి తీసుకొచ్చారు. సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న గద్దెపైకి జనసంద్రంతో అమ్మవారిని వనం నుండి జనంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు సంబంధిత శాఖ అధికారులు వసతులు ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాల కోసారి ప్రారంభమయ్యే అన్ని వర్గాల జాతర మొదలు కావడంతో పరిసర గ్రామాల ప్రజలతోపాటు ఆంధ్ర, మహారాష్ట్ర,చత్తీస్గడ్ రాష్ట్రాల ప్రజలు కూడా ఈ జాతరలో పాల్గొనేందుకు వచ్చారు. నాలుగు రోజులపాటు బస చేసేందుకు చల్లూరు జాతర వద్ద భక్తులు ప్రత్యేక గుడారాలు వేసుకున్నారు. యాదాద్రి మేడారం చల్లూరు జాతర సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేశారు. పొట్టిమర్రి కూడలి, ఇబ్రహీంపురం చౌరస్తాల నుండి భక్తుల కోసం ఉచిత ఆటో రవాణా వసతి, జాతర వద్ద ఉచిత మంచినీరు, వైద్యం, విద్యుత్, వసతి ఏర్పాట్లను చేశారు. వ్యాపారస్తులకు ఉచితంగా స్థలాలను కేటాయించారు. చల్లూరు కొండల్లో ఆహ్లాద వాతావరణం లో గుట్టల పైన వెలసిన సమ్మక్క సారక్క జాతర సందర్భంగా వనమంతా జనమయంగా మారింది. నేడు గురువారం సమ్మక్క తల్లిఊరగుట్ట నుండి గద్దెల పైకి రానుందని యాదాద్రి మేడారం చల్లూరు నిర్వాహకులు తెలిపారు. 23వ తేదీ శుక్రవారం మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుందని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా సమీప 12 గ్రామాలలోని పాఠశాలలకు స్థానిక సెలవును ఈనెల 22వ తేదీ లేక 23వ తేదీన ప్రకటించాలని నిర్వాహకులు, భక్తులు కోరారు.

# పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): వరంగల్, ఖమ్మం,నల్గొండ ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే మార్చి 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు.బుధవారం ఎం.ఎల్.సి. ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు ఎస్.పి నాగేశ్వరరావు తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు.అదేవిదంగా ఇప్పటివరకు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఇప్పటివరకు సూర్యాపేటలో 24039,కోదాడ 11167,హుజూర్ నగర్ 12085 మొత్తం 47291 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.సూర్యాపేటలో 31 కేంద్రాలు,కోదాడ 22, హుజూర్ నగర్ 18 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హత్స్ ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ నెల 24 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింప బడునని తెలిపారు.ఎం.ఎల్.సి. ఎన్నికల లో పోటీ అభ్యర్థులు ఖర్చు చేసే ధరల పట్టిక (రేట్ కార్డు)పై ఈ సందర్భంగా ఏమైనా సందేశాలు,సూచనలు ఉంటే పార్టీల ప్రతినిధులు అందించాలని అన్నారు. అదేవిదంగా ప్రతి మూడు నెలలకు ఒక్కసారి స్పెషల్ సమ్మరి నిర్వహిస్తాని తెలిపారు.పోలింగ్ కేంద్రాల మార్పు పై పార్టీల నాయకులు చర్చించారు.తదుపరి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సబందించి వివిధ అంశాల్లో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు దాదాపు 50 పైగా శిక్షణాలు ఇచ్చామని అలాగే నిర్దేశించిన సమయం నాటికి మరికొన్ని శిక్షణాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ పార్టీల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమం చేపట్టాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన వెంటనే మోడల్ కోడ్ ఆప్ కాండక్ట్ అమలులోకి వస్తుందని తెలిపారు.ఈ సమావేశలో కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బి.ఆర్.ఎస్.నుండి కరుణాకర్,బి.జే.పి. అబిడ్, సి.పి.ఎం. కోటా గోపి,బి.ఎస్.పి.స్టాలిన్, వై.ఎస్.ఆర్. నుండి డి. రమేష్,ఎన్నికల డి.టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఓబీసీ సెల్ అధ్యక్షుడు రుద్ర రామచంద్రు

తుంగతుర్తి ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రాజయ్య మరణించిన విషయం తెలుసుకోని ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు రుద్ర రామచంద్రు పంజాల రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 3000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రుద్ర రామచంద్రు మాట్లాడుతూ.. పంజాల రాజయ్య ఎంతోమందికి సేవ చేశారన్నారు. అయన మరణించడం కాంగ్రెస్ పార్టీకి




తీరని లోటు అన్నారు. మా గ్రామంలో ఏ కార్యక్రమానికైనా ముందుండి ఆదుకునే వ్యక్తి రుద్ర రామచంద్రు మా గ్రామ ప్రజలు ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బోర జలందర్,మాజీ అధ్యక్షులు గుండగాని సోమయ్య, యూత్ అధ్యక్షులు పంజాల సంతోష్, సీనియర్ నాయకులు తీగల శ్రీను, పులి ముత్తయ్య,వీరబోయిన అమ్మయ్య, పంజాల ముత్తయ్య, పంజాల మురళి, పంజాల రమేష్, పంజాల రాములు, పాల్గొన్నారు.

### ఘనంగా లింగమంతుల స్వామి

# దేవరగంపను ప్రారంభం




కోదాడ టౌన్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి: కోదాడ పరిధిలోని అనంతగిరి రోడ్ లో గల శ్రీ లింగమంతుల స్వామి వారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరంగాపురం గ్రామం నుంచి బయలుదేరిన దేవరగంపను ప్రారంభిస్తున్న



మున్సిపల్ వైస్ చైర్మన్ కందల కోటేశ్వరావు కుర్రి నర్సయ్య నాగేశ్వరరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరాజు. రవిచంద్ర ఎన్నిక పట్ల మున్నూరు కాపుల హర్షం వ్యక్తం

కోదాడ టౌన్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి: రాజ్యసభకు రెండవసారి వద్దిరాజు. రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో నీ బంజారాహిల్స్‌లో గల వారి నివాసంలోహామర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలనిఆకాంక్షించారు. వారిని అభినందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు వైస్ ప్రెసిడెంట్ఆకుల. గాంధీ తదితరులు ఉన్నారు.



# మునుగోడు నియోజకవర్గంలో మూడు మార్కెట్లు

**రెండు బీసీ జనరల్, ఒకటి ఓసి మహిళకు కేటాయింపు...**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన రిజర్వేషన్లు ప్రకటించడంతో మునుగోడు నియోజకవర్గంలోని మూడు మార్కెట్ల చైర్మన్ డైరెక్టర్ల కోసం కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. గత ప్రభుత్వంలో నియమించిన మార్కెట్ కమిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 21 మార్కెట్ లు ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు మార్కెట్ లు ఉన్నాయి. మునుగోడు నియోజకవర్గం లో మూడు మార్కెట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో చౌటుప్పల్, చండూర్, మాల్ వెంకటేశ్వర నగర్ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో చౌటుప్పల్ ,సంస్థాన్ నారాయణపురం మండలాలు, చండూరు మార్కెట్ పరిధిలో చండూరు, మునుగోడు, గట్టుప్పల్ మండలాలు, మాల్ వెంకటేశ్వర నగర్ మార్కెట్ కమిటీ పరిధిలో నాంపల్లి, మర్రిగూడెం, చింతపల్లి మండలాలు ఉన్నాయి. వీటిలో చౌటుప్పల్, చండూర్ మార్కెట్ కమిటీలను బీసీ జనరల్ కు కేటాయించగా, వెంకటేశ్వర నగర్ మాల్ మార్కెట్ కమిటీని ఓసి మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మార్కెట్ కమిటీల చైర్మన్లు డైరెక్టర్ల పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెడ్డిని సంప్రదిస్తున్నట్లు తెలుస్తుంది. వీరిలో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఎమ్మెల్యేను పదవుల కోసం ప్రసన్నం చేసుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రతి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం నలుగురు, ఐదుగురు నేతలు పోటీ పడుతున్నట్టు తెలుస్తుంది. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వమే ఉండడంతో నామినేటెడ్ పదవులు లేక నేతలు నిరాశలో ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వారికి ఆశలు చిగురించినట్లు తెలుస్తుంది. మరి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చైర్మన్, డైరెక్టర్ ల పదవులకు ఎవరినీ ఎంపిక చేస్తారో నని నాయకులు ఎదురుచూస్తున్నారు.



# ఘనంగా ప్రారంభమైన శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ఒలంపిక్స్

చివ్వెంల ఫిబ్రవరి,21(ప్రజాజ్యోతి):చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామం లోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో గురుకుల్ ఒలంపిక్స్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యపాద్ మంత్రస్వరూప్ దాస్ జి స్వామీజీ,ప్రముఖ వైద్య నిపుణులు గిరిధర్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్,డైరెక్టర్ హార్దిక్ గురుకుల్ క్రీడాజ్యోతిని వెలిగించి ఒలింపిక్స్ క్రీడలుప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ ఒలింపిక్స్ క్రీడలు తేదీ:21/02/24 నుండి 24/02/24 వరకు వివిధ విభాగాల్లో వివిధ రకాలైనటువంటి క్రీడలు నిర్వహిస్తారని. పిల్లల జీవితంలో ఆటలుప్రధాన పాత్ర పోషిస్తాయని,క్రీడల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఆరోగ్యంగా పిల్లలు ఎదగాలని అనుకుంటే కచ్చితంగా పిల్లలకు క్రీడలు అలవాటు చేయాలి. క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని తెలియజేశారు. ఈ ఒలింపిక్స్ క్రీడల్లో సూర్యాపేట పట్టణానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెల్త్ చెకప్ కార్యక్రమం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ మరియు యూనిట్ 2 రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర డాక్టర్ మనోజ్ఞ విద్యార్థిని విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ




కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమ అర్జున్ రెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ యూనిట్ 26 డాక్టర్ నాగేష్ శ్రీనివాసులు మరియు అధ్యాపక బంధం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ 64వ వార్షికోత్సవాలు

**ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి**



మునగాల ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి):-మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా 72 గంటల పాటు అఖండ హరే రామ నామ సంకీర్తన నిర్వహించబడుతుందని ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హనుమాన్ శోభాయాత్రను నిర్వహించమని, అంతరం బుధవారం రోజున 72 గంటల పాటు నిర్విరామంగా హరే రామ నామ సంకీర్తన నిర్వహించబడుతుందని అన్నారు. దేవాలయం కాకతీయుల కాలంలో నిర్వహించిన దేవాలయాన్ని ఇక్కడ ఉన్న హనుమంతుడు కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా కోర్కెలు తీరుస్తూ ఉంటాడని ప్రతి మాఘ మాసంలో నిర్వహించే ఈ 72 గంటల పాటు నిరంతర హరే రామ నామ సంకీర్తన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



నడిగూడెం, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి జానపాటి కృష్ణయ్య విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో దాతలు సమకూర్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి జానపాటి కృష్ణయ్య కోరారు బుధవారం నడిగూడెంలోని శ్రీమతి కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా దాత ఏఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవీన్ రెడ్డి అటూరి సౌజన్యంతో నిర్మించిన మూడు తరగతి గదులు మరియు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ కొల్లు శ్రీనివాసరావు మరియు అధ్యాపకుల విరాళంతో నిర్మితమైన మరో రెండు తరగతి గదులను దాతలతో కలిసి డిఐఈఓ కృష్ణయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి దాతలు చేయూతనియడం అభినందనీయమన్నారు దాతలను సత్కరించారు. త్వరలో పదవీ విరమణ పొందనున్న కళాశాల ప్రిన్సిపల్ మన్నే సోమయ్య దంపతులను డిఐఓ కళాశాల సిబ్బంది ఈ సందర్భంగా సత్కరించారు సభకు ప్రిన్సిపల్ మన్నే సోమయ్య అధ్యక్షత వహించగా దాతలు నాగేందర్ రెడ్డి నవీన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎండీ అఫ్జల్ మహేష్ కళాశాల అధ్యాపకులు పిచ్చిరెడ్డి, శ్రీధర్ కృష్ణ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారులు రణబోతు హేమ నాథ్ రెడ్డి ,జయదీప్ రెడ్డి, చేసిన ప్రయోగ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి...



# నాంపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నాంపల్లి,ఫిబ్రవరి,21(ప్రజా జ్యోతి):మండల ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన స్థలములో ఉద్యోగులు కట్టిన బ్యానర్ను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలనీ టీ.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల నాంపల్లి మండల ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన స్థలములో మండలంలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు అట్టి స్థలంలో సోమవారం బ్యానర్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బ్యానర్ను మొబైల్ షాప్ మహేష్ అనే వ్యక్తి నేను ఆ స్థలంలో కొన్నానని ఆ బ్యానర్ ని తొలగిస్తానని ఉపాధ్యాయ ఉద్యోగులను దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడడం జరిగింది. అట్టి విషయాన్ని చండూర్ ఆర్డీవో తో జిల్లా కార్యదర్శి గేర నరసింహ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, వారు వెంటనే నాంపల్లి తాసిల్దార్ కి ఫోన్ చేసి స్థలాన్ని పరిశీలించవలసిందిగా ఆదేశించారు. నాంపల్లి తాసిల్దార్, ఆర్.ఐ అట్టి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. మంగళవారం ఉద్యోగ, ఉపాధ్యాయ బృందం తహసీల్దార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాంపల్లి మండల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిలువేరు నారాయణ,కత్తి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గతంలో 360 చదరపు గజముల స్థలమును 25 సంవత్సరాల క్రితం అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంప్లాయిస్



అసోసియేషన్ పేరుతో కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి స్థలమును కొంతమంది అక్రమ దారులు దురాక్రమణ చేసి కబ్జా చేయడం జరిగిందని ,గతంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని కలెక్టర్ స్పందిస్తూ అక్రమదారులపై చర్యలు తీసుకొని ఎంప్లాయిస్ యూనియన్ వారికి న్యాయం చేస్తామని తెలిపారని వారన్నారు. అంతేకాకుండా వారం రోజుల క్రితం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్థలమును పరిశీలించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మరియు కలెక్టర్ ని కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కబ్జాదారులు అక్రమ కట్టడాలను నిలిపివేయాలని అన్నారు. అంతే కాకుండా ఉద్యోగులు గతంలో నిర్మించిన బేస్మెంట్ ను కులగొట్టిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు రావలసిన 360 గజాల స్థలాన్ని నాంపల్లి మండల ఎంప్లాయిస్ అసోసియేషన్ కు అప్పగించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, మండలంలో ఉన్న అన్ని ఎంప్లాయిస్ యూనియన్ లతో కలిసి పోరాటాల ధర్నాలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా భూకబ్జాదారులకు వారు హెచ్చరిక చేశారు. 1998 వ సంవత్సరంలో అప్పటి ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు అట్టి స్థలంను కొన్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ ని కూడా గ్రామపంచాయతికి అప్పచెప్పారని అప్పట్లో కొంతమంది గ్రామపంచాయతీ పాలకవర్గం వారు ఆ డాక్యుమెంట్స్ మాయం చేశారని ఇప్పటికైనా గ్రామపంచాయతీ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను ఇవ్వాలని లేకుంటే వారి పైన కూడా చర్యలు తీసుకుంటారని, అప్పట్లో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర కూడా సందాలు వసూలు చేసి ఆ భూమిని కొన్నట్లు విశ్రాంత ఉపాధ్యాయుడు మోర శ్రీ కిషన్ తెలిపారని వారు అన్నారు. ఉద్యోగులు ఆ భూమిని కొనుగోలు చేసినట్లు అక్కడ ఉన్న బేస్మెంట్ ఆధారం అని శ్రీ కిషన్ ఇంటి డాక్యుమెంట్ లో కూడా ఉద్యోగ ఉపాధ్యాయుల భవనం అని ఉందని ఇవన్నీ కూడా పరిశీలించాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు కురుపాటి సతీష్, నక్కపోతు గిరి, తదితరులు పాల్గొన్నారు.

## గాజుల మల్కాపురంలో ప్రారంభమైన సమ్మక్క- సారక్క జాతర



పెన్ పహాడ్ మండలం 21 (ప్రజా జ్యోతి) : గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మ జాతర సూర్యాపేట జిల్లాలోని పెన్ పహాడ్ మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. గిరిజన సమాజానికి రక్షకులుగా భావించే సమ్మక్క మరియు సారలమ్మ దేవతల గౌరవార్థం ఈ పండుగ జరుపుకుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే ఈ పండుగకు చుట్టుపక్కల జిల్లాల నుండి వేలదిగా భక్తులు తరలి వస్తుంటారు. పండుగ సందర్భంగా, భక్తులు పూజలు నిర్వహించడానికి గ్రామంలో ఉన్న కుటుంబ సభ్యులు వారి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . బుధవారం భక్తులు తమ తలపై అమ్మవారి బోనాలు,బెల్లం నైవేద్యం ని ఊరేగింపుతో అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులు యాటపోతులను,కోళ్లను,బలి ఇచ్చి వారి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి ఇష్టమైన బంగారం తో పిలవబడే బెల్లాన్ని భక్తులు బంగారంగా సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ సంగీత,నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు నిర్వహించామని .ఈ పండుగలో జానపద నృత్యాలు, సాంప్రదాయ సంగీతం,నాటక ప్రదర్శనలు వంటి అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఈ ఉత్సవం సాంప్రదాయ ఆహారాలు మరియు హస్తకళలను విక్రయించే వివిధ స్టాల్స్‌ను కలిగి ఉందని తెలిపారు.

ఈ పండుగ చాలా ఉత్సాహంగా మరియు భక్తితో జరుపుకుంటారని అన్నారు.గిరిజన సమాజం యొక్క శక్తివంతమైన సంస్కృతిని అనుభవించడానికి గొప్ప మార్గమని దేవల కమిటీ నిర్వాహకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి, జనరల్ సెక్రెటరీ సొంటి ఆంజనేయులు, ట్రెజరర్ మామిడి సైదులు గౌడ్,స్టీరింగ్ కమిటీ, గుడి వర్కింగ్ కమిటీ, ప్రచార కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## భూక్య బాలు మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్నమియా



మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి: మఠంపల్లి సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు భూక్య బాలు నాయక్ తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు వారి భౌతిక గాయం దేహం మీద ఎర్రజెండా కప్పి నివాళులర్పిస్తూ భూక్య బాలు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా,మండల కమిటీ సభ్యులు పొడిచెట్టి రాము,పొదిలా రవి,వారి కుటుంబ సభ్యులు జోహార్ అర్పించారు.

## వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు



భువనగిరి,ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా హైదరాబాద్ హజ్ హౌస్ లో,బాధ్యతలు స్వీకరించిన అజ్మతుల్లా హుస్సేన్ ని యాదాద్రి భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ కో ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ మాట్లాడుతూ,ఎన్ ఎస్ యు ఐ నుండి,నేటివరకు కష్టపడి పని చేసిన నాయకుడు నిజాయితీ నిబద్ధత కలిగిన అజ్మతుల్లా హుస్సేన్ ని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పదవి ఇవ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు.అలాగే మైనారిటీ జిల్లా నాయకులు ఎండీ ఫసియొద్దిన్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా లో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

సానుకూలంగా స్పందించిన చైర్మన్ వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసే వారిపై రేవంత్ రెడ్డి సారథ్యంలో,కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే కబ్జా చేసే వ్యక్తులు ఎంతటి వారైనా సరే విడిచి పెట్టేది లేదని అన్నారు.ఎండి సుల్తాన్. మచ్చ,రాజు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి(ఫిబ్రవరి 21) వలిగొండ (ప్రజాజ్యోతి న్యూస్): మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన మహ్మద్ ఖలీల్ మంగళవారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి పరామర్శించి తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సుంకిశాల పరమేష్,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నర్సింహా,ప్రధాన కార్యదర్శి కోడితాల కరుణాకర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెలిమినేటి సురేష్ ,కొప్పుల బాలరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర అంజయ్య,కసిరబోయిన నర్సింహా,శీను,రాజు తదితరులు పాల్గొన్నారు.



## మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలి

హాలియా, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) : భావ ప్రసరణకు, జ్ఞానార్జనకు మాతృభాషను మించిన సాధనం లేదని,ఈ మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించాలని చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు.అనుముల మండల పరిధిలోని చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మాతృభాష కోసం పోరాడి అమరులైన భాషా ప్రేమికులకు నివాళిగా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ సాగర్ల సత్తయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాం ప్రసాద్,యం.డి పాషా,పురం వెంకటయ్య,పేర్ల వెంకటేశ్వర్లు, ఈగల లింగయ్య,శ్రీనివాస్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని సన్మానించిన కాంగ్రెస్ గిరిజన నేత రవీందర్ నాయక్



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి) : చౌటుప్పల్ నూతన ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ రాచకొండ గిరిజన నాయకుడు కాట్రోత్ రవీందర్ నాయక్ కలిశారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ ప్రాంత గిరిజన నాయకుడు రవీందర్ నాయక్ బుధవారం ఏసీపి మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కలిసి శాలువాతో సన్మానించారు. ఏసిపి మధుసూదన్ రెడ్డి గతంలో సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేశారు.

## ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనికీ

వలిగొండ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి: మండలకేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో స్థానిక ఎస్సై మహేందర్ లాల్ తమ సిబ్బందితో కలిసి బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఎస్సై మహేందర్ లాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలకు సరైన పత్రాలు ఉండాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మైనర్ లు వాహనాలు నడిపించ వద్దని అన్నారు. సరైన పత్రాలు లేని 30 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.



# గొబ్బి మేరమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి...**





నడిగూడెం, ఫిబ్రవరి 21 ,ప్రజా జ్యోతి: మండలం పరిధిలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ సభ్యురాలు రామచంద్రాపురం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహిళ జిల్లా సమైక్య జనరల్ సెక్రటరీ గా పనిచేసిన నాయకురాలు గొబ్బి మేరమ్మ మృతి చాలా బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డి,కార్యదర్శి వేపూరి సుధీర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను అన్నారు. బుధవారం గొబ్బి మేరమ్మ భౌతిక దేహానికి పార్టీ జెండా కప్పి పూలమాల వేసిన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా వారు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలో రాజీలేని పోరాటం చేసి మునగాల,నడిగూడెం మండలాల పొదుపు సంఘాలలో పేద మహిళలకు జరుగుతున్న అన్యాయం మీద రాజీలేని పోరాటం చేసి రెండవ సంఘ బంధం ఏర్పాటులో కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీలో ఒక పట్టుదల క్రమశిక్షణ, శత్రువుకు ఎదురొడ్డి నిలబడిన నాయకురాలని ఆమె సేవలను కొనియాడారు. వారి మరణం ఈనాటి తరానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దున్న శ్రీను, సింగిల్ విండోర్ డైరెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, బాణాల నాగరాజు, పగడాల ప్రభాకర్ రెడ్డి,బిక్షపతి,సతీష్, పుల్లయ్య ఉపేందర్,అంజి, అర్జున్ రావు, సుబ్బారావు,మహిళా నాయకురాలు నలిని రెడ్డి, వేపూరి తిరుపతమ్మ,జాన్, ,బి వీరయ్య, మల్లేష్ నాగరాజు, విజయ, నీలిమ గాంధీ, రామారావు,శ్రీను,అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ పార్టీ నాయకులు కుల సంఘాలు సంతాపం తెలిపారు. ...

# ఆడపడుచుల తల్లిదండ్రులకు "కళ్యాణలక్ష్మీ వరం"

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**37 లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుంభం చెక్కుల పంపిణీ**



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఆడపడుచుల తల్లిదండ్రులకు వరం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో మండలంలోని 37 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుంభం చెక్కులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఎంపీడీఓ భాస్కర్ రావు పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి కొండమడుగు బీమయ్య వార్డ్ అధ్యక్షులు నార్లకంటి రాంరెడ్డి మహిళలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండలి– గుత్తా అమిత్ రెడ్డి భారసా రాష్ట్ర నాయకులు**

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవానికి హాజరై పూజలు నిర్వహించిన భారసా రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి.



ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ –సుశీల గారు, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి గారు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ గారు, మండల అధ్యక్షులు దస్రునాయక్ గారు, మండల మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ గారు, మాజీ సర్పంచ్ మాడ్గుల యాదయ్య గారు, మండల యువజన అధ్యక్షులు తులసీరామ్ గారు, నెహ్రూ, పాండు నాయక్, గురు నాయక్ పాల్గొనడం జరిగింది.

# అక్రమాల అణచివేతపై ప్రత్యేక దృష్టి

**ప్రమాదాల నివారణకు కట్టడి చర్యలు –డిఎస్పీ**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 21, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో అక్రమాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు, ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతామని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. బుధవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లాల్ కోట వీరస్వామి తో కలిసి మిర్యాలగూడ పట్టణ పరిధిలోని నార్కెట్ పల్లి– అద్దంకి రహదారిపై ఇటీవల వరుసగా ప్రమాదాలు జరిగిన జంక్షన్(ఎక్స్ రోడ్ )లు నందిపాడు, రవీందర్ నగర్, చింతపల్లి, ఈదుల గూడా రోడ్లను పరిశీలించారు. ఆయా ప్రదేశాలలో రహదారి నిర్మాణం చేసిన గుత్తేదారులు ప్రమాదాల నివారణ కోసం మరికొన్ని సంరక్షణలు ఏర్పాటు చేస్తే బాగుండేదని తెలిపారు. వీటికి తోడు వాహన చోదకులు సక్రమంగా పాటించకపోవడం వలన కూడా ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. ఆయా జంక్షన్ లలో ఎస్ టైప్ స్పీడ్ బ్రేక్ కోన్స్ ఏర్పాటు చేయటం, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు ఎక్కువగా ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామన్నారు. గతంలో కొన్ని జంక్షన్ లలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ సబ్ కంట్రోల్ షెడ్డులు ఏర్పాటు చేశారని ప్రస్తుతం వాటి వల్ల ఉపయోగం లేకపోగా ప్రయాణికులకు అడ్డంకిగా మారాయని గుర్తించామని వాటిని తొలగించి వేస్తామని తెలిపారు. అనంతరం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని, ముఖ్యంగా గంజాయి, దొంగతనాలు, పిడిఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వీటితో పాటు పేకాట, బెట్టింగులపై కూడా నిఘా ఏర్పాటు చేసి కట్టడి చేస్తామన్నారు. రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ్డ వారిపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై దృష్టి సారిస్తామన్నారు. సబ్ డివిజన్లో శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. అక్రమాలపై ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ పిన్నెని నాగార్జున, ఎస్సై రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, కౌన్సిలర్ ఉదయ భాస్కర్ గౌడ్, గోవింద్ రెడ్డి, టోల్ ప్లాజా మేనేజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి న్యూస్) మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో పిఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో సాధన మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాధన మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో పండ్లను పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసి, మాట్లాడుతూ పిఎన్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పడమటి నరేందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఇటువంటి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, సామాజిక సేవ చేస్తూ, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చేగూరి జంగయ్య, చేగూరి గోపాల్, రాజమల్లు, విజయభాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి, సతీష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బాలనర్సింహా, లక్ష్మయ్య, మహేందర్ రెడ్డి , శ్రీశైలం, జహంగీర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యశాల నెలకొల్పుట గురించి భూమి సేకరణ చేయాలని ఆర్డీవోకి వినతి

మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పరిశ్రమల సహాయ సహకారంతో ప్రజా వైద్యశాల నెలకొల్పుటకు అవసరమైన భూమిని మండలంలోని మఠంపల్లి గ్రామం మరియు పెదవిడి రెవెన్యూ పరిధిలో సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని హుజూర్నగర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి,గంగసాని ఎల్లారెడ్డి,షేక్ కరీం,చిలకా కిషోర్,ఆదినారాయణ రెడ్డి,శ్రీనివాస్, రవి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి సేవా సంస్థలచే వ్యాసరచన పోటీ విజేతలకు సర్టిఫికెట్ ప్రదానం



రాజాపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): శ్రీ సత్య సాయి సేవ సంస్థల–తెలంగాణ విభాగంచే రాష్ట్ర వ్యాప్తంగ "కాలము వృథా చేసిన జీవితం వృథా" అనే అంశం పై రాజపేట మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నిర్వహింపబడిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బుధవారం సర్టిఫికెట్లు అందజేసారు .

ఈ కార్యక్రమంలో భాగంగా రాజాపేట, నెమిల సమితీ సభ్యులు , సాయి బంగారు . పాఠశాల ప్రిన్సిపాల్ లలితాదేవి, ఉపాధ్యాయులు నాగేషు , బిబీను, విద్యార్థినిలు డి. కావ్యశ్రీ , పెంట శృతి, సోమవారం సాత్విక తదితరులు పాల్గొన్నారు.




## భారత్ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్కు "యూనిటీ" చిత్రం ఎంపిక

**అంతర్జతీయ స్థాయిలో గుర్తింపు రావటం సంతోషం**

**నిర్మాత ధనుంజయ**

**చిత్ర దర్శకుడు బడుగు విజయ్ కుమార్**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి-మలి దశ ఉద్యమ నాయకుడు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా ఇటీవల రూపొందించిన యూనిటీ (దీ మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్) ఎక్స్పెరిమెంటల్ చిత్రంకు భారత్ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ -2024 అవార్డ్స్ కి ఎంపికైంది అని మార్చ్ 11 నుండి 14 వరకు ముంబైలోని కంబల్ల హాల్ లో ఎంపికైన చిత్రాల ప్రదర్శన మరియు అవార్డ్స్ పురస్కార కార్యక్రమం జరగనుందని చిత్ర నిర్మాత చిరందాస్ ధనుంజయ తెలిపారు. ఈ ఫెస్టివల్ లో ప్రపంచవ్యాప్తంగా 750కి పైగా చిత్రాలు పోటీలో నిలవగా భారతదేశం నుండి 361 చిత్రాలు వచ్చాయి. ఈ పోటీల్లో 25 చిత్రాలను అవార్డ్ కేటగిరీలో ఎంపిక చేసినట్టు నిర్వాహకులు వెల్లడించారు. అంతర్జతీయ స్థాయిలో గుర్తింపు రావటం చాలా సంతోషాన్ని కలిగించిందని చిత్రానికి మరిన్ని పురస్కారాలు రావాలని చిత్ర దర్శకుడు బడుగు విజయ్ కుమార్ నిర్మాత ధనుంజయ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు అంకురార్పణ



మఠంపల్లి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు బుధవారం స్వామివారి బ్రహ్మోత్సవాలు మొదటి రోజుగా విశ్వక్షణ పూజ, అంకురార్పణ, దీక్ష వస్త్రం అఖండ దీపారాధన లఘు హెూమం ద్వజారోహణ బలిహరణ నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగము కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో యజ్ఞాచార్యులు సాయి కుమారా చార్యులు,ఆలయ అర్చకులు నరగిరినాథుని రామ కృష్ణమచార్యులు,శ్రీనివాసా చార్యులు,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు,కమిటీ సభ్యులు,ఈఓ,సిబ్బంది గోవిందరెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోలు చేస్తే డీలర్లపై క్రిమినల్ చర్యలు

**డిఎస్ఓ వెంకటేశ్వర్లు**

**డిఎంతో కలిసి గోదాముల పరిశీలన**



మిర్యాలగూడ,ఫిబ్రవరి 21, ( ప్రజా జ్యోతి ): రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోలు చేసిన డీలర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో ఉన్న బియ్యం గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు డీలర్లు సకాలంలో రేషన్ అందజేయాలని, డీలర్లకు ప్రతి నెల 29 నాటికి బియ్యం నిల్వలు చేరేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో ప్రతినెల 5వ తేదీ నుండి రేషన్ షాపులు తెరిచి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసేవారని మార్చి నెల నుండి ఒకటో తారీకు నుండే లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్లు సమయపాలన పాటించాలన్నారు. లబ్ధిదారులు రేషన్ బియ్యాన్ని అమ్ముకోవద్దని కోరారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్, గోదాం ఇన్చార్జ్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డు దారులకు సకాలంలో రేషన్ బియ్యం ఇవ్వాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మిర్యాలగూడ లోని బాపూజీ నగర్ లో ఉన్న బియ్యం గోదాములను సివిల్ సప్లై డిఎం నాగేశ్వరావుతో కలిసి బుధవారం ఆకస్మికంగా సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఈనెల 29వ తేదీలోపు బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. 29వ తేదీ నాటికి అన్ని రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం ఉండాలని సూచించారు. డీలర్లు కార్డుదారుల నుండి బియ్యం కొనుగోలు చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ కార్డుదారులు డీలర్ కు బియ్యం అమ్ముకోవద్దని సూచించారు. గతంలో ప్రతినెల 5వ తేదీన రేషన్ షాపులు తెరిచి బియ్యం ఇచ్చేవారని అలా కాకుండా మార్చి నెల నుండి ఒకటో తేదీ నుండి రేషన్ షాపులు తెరిచి బియ్యం ఇవ్వాలన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలని కోరారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్, గోదాం ఇన్చార్జి సుధాకర్ తదితరులు ఉన్నారు.



## వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

**ఎంపీడీవో శేషగిరి శర్మ**

మిర్యాలగూడ,ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని గ్రామాలలో వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరి శర్మ కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీలలోఉపయోగకరమైన మొక్కలను పెంచాలన్నారు. మొక్కలకు ప్రతి రోజు నీరు అందేవిధముగా చూడాలని చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ప్రతి నర్సరీ లకు వచర్లను పెట్టి మొక్కలను సంరక్షించవలసినదిగా సూచించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులను చేయించి డిఎస్ఆర్ చేసి వాటి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ ని ఉపయోగించాలన్నారు.

పారిశుధ్య నిర్వహణ ప్రతి రోజు సరిగ్గా నిర్వహించాలన్నారు. జనన మరణాల రిజిస్టర్ లను తప్పకుండ రాయాలన్నారు. సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎస్ఎ భరద్వాజ్, ఈ పంచాయితీ సిబ్బంది. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్ను విజిట్ చేసిన పెసరులింగారెడ్డి

రాజాపేట ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): రాజపేట మండల కేంద్రంలోని భవిత సెంటర్ ను ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ యాదాద్రి జిల్లా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివరాలను భవితా సెంటర్ నిర్వాహనను అడిగి తెలుసుకుని ఐఈఆర్టి సంధ్యారాణిని, కుందార సత్యం లను అభినందించారు. అంతకుముందు బేగంపేట సెంటర్ ను కూడా లింగారెడ్డి సందర్శించారు.



## రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత



రాజాపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం నాడు రాజపేట పట్టణ కేంద్రంలో రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ కు రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు ఈసందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈనెల 25 న రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు రాజపేట మండల ఆర్యవైశ్య నాయకులకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఒత్తిడి లేకుంగా ప్రశాంతంమైన వాతావరణంలో చదువుకోవాలి

**చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి**

**డాక్టర్ శ్రీవాణి**



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో డాక్టర్ శ్రీవాణి లక్ష్మణ్ బాబు కాలేజ్ ప్రిన్సిపాల్ నేతృత్వంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఆహారపు అలవాట్లు పరిశుబ్రమైన నీరు కనిసం 6 గంటాల నిద్ర తప్పక ఉండాలి అని సూచించారు. అలాగే సరైన ప్రణాళిక ప్రకారం ఎలాంటి ఒత్తిడి లేకుంగా ప్రశాంతంమైన వాతావరణంలో చదుకొవాలి అని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.